ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 06.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎగుమతులపై దృష్టి కేంద్రీకరించి రసాయన రహిత, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బడ్జెట్ అనంతర వెబినార్‌లో మాట్లాడుతు చెప్పారు.
2. ఈ నెలాఖరుకల్లా మన దేశంలో నక్సలిజం అంతం అవుతుందని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు.
3. సముద్రయాన రంగంలో స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.
4. జాతీయ రహదారులపై టోల్ వ్యవస్థలో మహిళల పాత్రను పెంచేందుకు 1100 టోల్ ప్లాజాల వద్ద అయిదు వేల మందికి పైగా మహిళా సిబ్బందిని నియమించమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలియచేసింది.

**REV PM - WEBINAR AGRICULTURE**:

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక అని, దేశం జరుపుతున్న సుదీర్ఘ అభివృద్ధి ప్రయాణంలో ఇది ఒక వ్యూహాత్మక భాగమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'వ్యవసాయం గ్రామీణ పరివర్తన' అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిరంతరం పలు చర్యలు తీసుకుంటోందని, ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ వ్యవసాయ  గ్రామీణ మార్పులకు గట్టి ఊతాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం భారతదేశం ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు  నూనెగింజలను రికార్డు స్థాయిలో ఉత్పత్తి

చేస్తోందని మోదీ చెప్పారు. ఎగుమతులపై దృష్టి సారించి రసాయన రహిత వ్యవసాయం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, ఆయన నొక్కి చెప్పారు.

బైట్ ... ప్రధానమంత్రి

2026-27 కేంద్ర బడ్జెట్‌లో అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభుత్వం దృష్టి సారించిందని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సుమారు పది కోట్ల మంది రైతులు నాలుగు లక్షల కోట్ల రూపాయలకు పైగా పొందారని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద ఇప్పటివరకు రెండు లక్షల కోట్ల రూపాయల క్లెయిమ్‌లు పరిష్కరించామని , ప్రభుత్వం సుమారు తొమ్మిది కోట్ల డిజిటల్ ఫార్మర్ ఐడీలను సృష్టించిందని ఆయన పేర్కొన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి

వ్యవసాయంలో సాంకేతికత పెంచడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇ-నామ్ ద్వారా మార్కెట్ సౌలభ్యం ప్రజాస్వామ్యీకరించబడిందని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వామిత్వ యోజన, పీఎం గ్రామీణ సడక్ యోజన  స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం వంటివి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిరంతరం బలోపేతం చేస్తున్నాయని, పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అధిక వృద్ధినిచ్చే రంగమని ఆయన తెలిపారు. దేశంలో ఇప్పటికే మూడు కోట్ల మంది 'లఖ్పతి దీదీ'లను సృష్టించాలనే లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకున్నామని, 2029 నాటికి మరో మూడు కోట్ల మందిని చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మోదీ వివరించారు.

NSD

**REV. EVE AMIT SHAH ODISHA VISIT**:

ఈనెల చివరి నాటికి దేశం నక్సలిజం నుండి విముక్తి పొందుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF) 57వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ... తిరుపతి నుండి పశుపతినాథ్ వరకు 'రెడ్ కారిడార్' ను విస్తరించాలన్న మావోయిస్టుల కలను భద్రతా దళాలు పూర్తిగా తుడిచిపెట్టేస్తాయని చెప్పారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో నక్సల్ వ్యతిరేక

కార్యకలాపాల్లో సీఐఎస్ఎఫ్ పాత్రను ఆయన ప్రశంసించారు. దేశ పారిశ్రామిక మౌలిక సదుపాయాలను రక్షించడంలో సీఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రస్తుతం ఇది దేశవ్యాప్తంగా 70 విమానాశ్రయాలు 361 కీలక ప్రాంతాలకు భద్రత కల్పిస్తోందని తెలిపారు. అన్ని ఓడరేవుల భద్రతను కూడా సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, డ్రోన్ భద్రతకు సీఐఎస్ఎఫ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించి దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మరో కార్యక్రమంలో, పారాదీప్‌లోని ఇఫ్కో (IFFCO) ప్రాంగణంలో 750 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కొత్త సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్‌ను అమిత్ షా ప్రారంభించారు. ఒడిశా అభివృద్ధి పథంలో వేగంగా పయనిస్తోందని, రాబోయే ఏళ్లలో గుజరాత్ తరహా వృద్ధిని చూస్తుందని ఆయన అన్నారు. ఈ కొత్త ప్లాంట్ రోజుకు 2000 టన్నుల సల్ఫ్యూరిక్ యాసిడ్‌ను ఉత్పత్తి చేస్తుందని, ఇది దిగుమతులను తగ్గించి విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడమే కాకుండా పారిశ్రామిక ఉత్పాదకతను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు.

NSD

**RAJNATH - SELF RELIANCE**:

ప్రస్తుత అనిశ్చిత కాలంలో మన ఉనికిని చాటుకోవడానికి సిద్ధంగా ఉండటానికి స్వయం సమృద్ధి ఒక్కటే మార్గమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో 'సాగర్ సంకల్ప్' రక్షణ సముద్ర చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు సరఫరా గొలుసుల పునర్వ్యవస్థీకరణకు సముద్ర కార్యకలాపాల పెరుగుదలకు దారితీశాయని చెప్పారు. ప్రతి రంగంలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ఆయన పునరుద్ఘాటించారు. దేశీయ రక్షణ ఉత్పత్తి 2024-25లో రికార్డు స్థాయిలో ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలను దాటిందని, రక్షణ ఎగుమతులు కూడా 24 వేల కోట్ల రూపాయల గరిష్ట స్థాయికి చేరుకున్నాయని ఆయన వెల్లడించారు.

NSD

**WB PORIBORTON YATRA**:

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్‌లో నేడు పరివర్తన్ యాత్ర ర్యాలీలు నిర్వహించబడ్డాయి. కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, సుకాంత మజుందార్ వంటి నేతలు వివిధ జిల్లాల్లో ఈ ర్యాలీలను ప్రారంభించారు. పశ్చిమ మేదినీపూర్ జిల్లాలో జరిగిన ర్యాలీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి పాల్గొన్నారు. పురులియా జిల్లాలో జరిగిన యాత్రలో బీజేపీ ఎమ్మెల్యే బనేశ్వర్ మహతోపై దాడి జరిగిందని, ఆరుగురు కార్యకర్తలు గాయపడ్డారని నివేదికలు అందాయి. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలోని ఎస్ప్లానేడ్ ప్రాంతంలో ధర్నాలో పాల్గొన్నారు.

NSD

**NHAI FEMALE STAFF**:

మహిళా సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 1,100 టోల్ ప్లాజాల వద్ద డే షిఫ్టుల్లో ఐదు వేల మందికి పైగా మహిళా సిబ్బందిని NHAI నియమించింది. రహదారి వినియోగదారులకు మరింత సమర్ధవంతమైన స్నేహపూర్వక వాతావరణాన్ని అందించడం ఈ చర్య ముఖ్య ఉద్దేశమని రోడ్డు, రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే మహిళా సిబ్బందికి అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడం టోల్ కార్యకలాపాల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది.

NSD

**RAILWAYS - FREIGHT GROWTH**:

భారతీయ రైల్వే ఈ ఏడాది ఫిబ్రవరిలో 137 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ సరుకును రవాణా చేసింది, ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 3.96 శాతం గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. సరుకు రవాణాలో ఈ స్థిరమైన వృద్ధి వివిధ రంగాలలో రైలు ఆధారిత లాజిస్టిక్స్‌కు ఉన్న నిరంతర డిమాండ్‌ను ప్రతిబింబిస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. నిత్యావసర వస్తువుల రవాణాను నిర్ధారించడం ద్వారా దేశ ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడంలో భారతీయ రైల్వే కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న మంత్రిత్వ శాఖ, ఈ నెలలో సరుకు రవాణా ద్వారా లభించిన

ఆదాయం పద్నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయలకు పైగా ఉందని తెలిపింది. సామర్థ్యాన్ని పెంచడం, మెరుగైన టెర్మినల్ మౌలిక సదుపాయాలు, డెడికేటెడ్ ఫ్రెయిట్ కారిడార్లు (ప్రత్యేక సరుకు రవాణా మార్గాలు), డిజిటల్ సరుకు నిర్వహణ వ్యవస్థల ద్వారా రైల్వే తన సరుకు రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూనే ఉందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

**DAY IMD WEATHER**:

కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, గుజరాత్ తీర ప్రాంతాలు, గోవా, కొంకణ్‌లలో రేపటి వరకు వేడి, తేమతో కూడిన పరిస్థితులు నెలకొంటాయని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. వారం రోజుల్లో వాయువ్య ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుండి 6 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా, మధ్య భారతదేశంలో 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే, రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది.

NSD

**BISHAL DP-I 06.03.2026**

**REV PM - WEBINAR AGRICULTURE**

Prime Minister Narendra Modi has said that Agriculture remains the backbone of India's economy and a strategic pillar for the country's long-term development journey. Addressing a Post Budget Webinar on the theme Agriculture and Rural Transformation through video conferencing, Mr Modi said, the government has consistently taken several steps to strengthen the agriculture sector. He said, this year's Union Budget gives a strong push to agriculture and rural transformation. Mr Modi highlighted that India is currently witnessing record production across food grains, pulses and oilseeds.

(**Byte - Narendra Modi)**

Prime Minister Modi stressed on the need to strengthen chemical-free farming and natural farming with focus on exports. He said, in the Union Budget 2026-27, the government has also focused on high-value agriculture

product. Mr Modi said, around ten crore farmers have received more than four lakh crore rupees under the flagship initiative PM Kisan Samman Nidhi. He added that claims worth around two lakh crore rupees have been settled so far under the Pradhan Mantri Fasal Bima Yojana. Mr Modi said, government has generated around nine crore digital Farmer IDs.

(**Byte - Narendra Modi)**

**Prime Minister Modi said, the government is placing a strong emphasis on bringing technology into agriculture. He added that today, market access has been democratised through eNAM. Mr Modi highlighted that the Pradhan Mantri Awas Yojana, the Swamitva Yojana, the PM Gramin Sadak Yojana, and financial assistance to self-help groups have continuously strengthened the rural economy. He added that the animal husbandry sector is a high-growth pillar of the rural economy. Mr Modi highlighted that the government has successfully achieved the target of creating three crore Lakhpati Didis and the country has set a target to add another three crore Lakhpati Didi by 2029.**

(**Byte - Narendra Modi)**

The Post-Budget Webinar focuses on promoting high-value agriculture by unlocking the potential of crops such as cashew, coconut, sandalwood, agarwood, almonds, walnuts and pine nuts. The sessions will also deliberate upon private sector investment and entrepreneurship in the animal husbandry value chain, integrated development of reservoirs and Amrit Sarovars for fisheries, and expanding market access for products made by rural women entrepreneurs through Self Help Entrepreneurs.

<><>DIPENDRA/1236

**GAURAV::HC EP-I 06.03.2026**

**REV. EVE AMIT SHAH ODISHA VISIT**

Union Home Minister Amit Shah today said India will be free from Naxalism by the end of this month. Addressing the 57th Raising Day ceremony of the Central Industrial Security Force (CISF) in Cuttack of Odisha, Mr Shah said security forces will completely dismantle the Maoists' dream of a Red Corridor stretching from Tirupati to Pashupatinath. He praised the contribution of CISF in anti-Naxal operations in states like Odisha, Chhattisgarh and Telangana. The Union Home Minister said CISF plays a crucial role in safeguarding the country's industrial infrastructure and currently provides security to 70 airports and 361 vital installations across the

country. He added that the government has decided to entrust the security of all ports to the CISF. Mr Shah also said CISF has been made the nodal agency for drone security and a separate vertical will be created for this purpose.

**In a separate event, the Home Minister inaugurated a new sulphuric acid plant at the premises of Indian Farmers Fertiliser Cooperative (IFFCO) Limited in Paradip of Odisha. The plant has been set up at an estimated cost of 750 crore rupees. Addressing the gathering on the occasion, Mr Shah said Odisha is moving steadily on the path of development and will witness growth similar to Gujarat in the coming years. He highlighted the success of the cooperative movement in India, noting that IFFCO, owned by nearly five crore farmers, plays a crucial role in supporting the country's agricultural sector. The new sulphuric acid plant will have the capacity to produce 2000 tonnes of sulphuric acid per day. It is expected to boost industrial output while improving environmental efficiency. The plant is also likely to reduce imports of nearly six lakh metric tonnes of sulphuric acid, helping save valuable foreign exchange.**

**<><>Prakash Dash, Bhubaneswar, MAIL, 1759 HRS**

BISHAL DP-I 06.03.2026

**RAJNATH - SELF RELIANCE**

Defence Minister Rajnath Singh today said that self-reliance is the only way to stay relevant and ready in the present era of uncertainty. Mr Singh said this after inaugurating Sagar Sankalp - Reclaiming India's Maritime Glory, a defence and maritime dialogue in Kolkata, West Bengal. He emphasised that the current global situation has led to the realignment of supply chains, formation of new equations, and constant rise in maritime activities. The Minister reaffirmed the Government's resolve of attaining self-reliance in every field.

(**Byte - Rajnath Singh)**

The Minister pointed out that the Government's efforts are yielding positive results as, the domestic defence production surpassed a record figure of one lakh 50 thousand crore rupees in 2024-25. He said, the defence exports has also touched an all-time high of 24 thousand crore rupees.

<><>DIPENDRRA/1327

**GAURAV::HC EP-I 06.03.2026**

**WB PORIBORTON YATRA**